ప్రజాశక్తి
గురువారం 28 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

గుంటూరులో ఎమ్మెల్యే సుచరిత ఇంటి వద్ద ఆందోళన చేపట్టిన అంగన్‌వాడీలు, అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న సుచరిత

వినుకొండలో అంగన్వాడీలు, నాయకులపై వాగ్వాదానికి దిగిన ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మనాయుడు

ప్రజాప్రతినిధులకు అంగన్‌వేడి

ఎమ్మెల్యేల ఇళ్ల వద్దకు భారీ ప్రదర్శనగా అంగన్వాడీలు

ఇళ్ల ముట్టడి, బైటాయింపు.. సమస్యలు వివరించి వినతులు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవటంతో సమ్మెను ఉధృతం చేశారు. 16వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం జిల్లాలోని ఎమ్మెల్యేల ఇళ్లు, కార్యాలయాల వద్ద అంగన్‌వాడీలు ఆందోళన చేపట్టారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతులు అందచేశారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుంటూరు బ్రాడీపేటలో మాజీ హోం మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ఇంటికి అంగన్‌వాడీలు ర్యాలీగా వెళ్లారు. అయితే ఇంటికి కొద్ది దూరంలోనే బారీకేడ్లు అడ్డంపెట్టి పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అంగన్‌వాడీలు అక్కడే బరోడ్డుపై బైటాయించి నిరసనకు దిగారు. పోలీసుల ద్వారా సమాచారం తెలుసుకున్న సుచరిత వెంటనే అంగన్‌వాడీల వద్దకు వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సెక్రెటరీని కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకెళతానని,

నరసరావుపేటలో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లకుండా అంగన్వాడీలను అడ్డుకుంటున్న పోలీసులు

సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని చెప్పారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌ను ఆయన నివాసంలో కలిసేందుకు అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో వెళ్లగా, ఆయన అక్కడ లేకపోవటంతో బృందాన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు ర్యాలీగా చేరుకొని ఆందోళన చేపట్టారు. అనంతరం దాదాపు 12 గంటల సమయంలో ఎమ్మెల్యే ఆఫీసుకు రావటంతో వినతిపత్రం అందజేశారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్యకు గుంటూరులోని ఆయన నివాసంలో పొన్నూరు, చేబ్రోలు మండలాకు చెందిన అంగన్‌వాడీలు కలిసి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమాలలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, నాయకులు బి.లక్ష్మణరావు, భాగ్యరాజు, రమేష్, నగర కార్యదర్శి కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్, సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్.కె.ఖాసింషహీద్, సిఐటియు నాయకులు ఖాశింవలి, ఎం.రమేష్‌బాబు సంఘీభావం తెలిపారు.

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని సమ్మె శిబిరం నుండి అంగన్వాడీలు ర్యాలీగా ఎమ్మెల్యే ఇంటికి బయలుదేరారు. శివుని బొమ్మ సెంటర్లో ▶ 2లో

విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ విడుదల చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, తదితరులు

రూ.869 కోట్లతో జెడ్పీ బడ్జెట్

- తుపాను బాధితు రైతులందర్నీ ఆదుకోవాలి : ఎమ్మెల్సీ కెఎస్
- డ్వాక్రా రుణాల అవకతవకలపై సభ్యుల ఆగ్రహం
- పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా పరిషత్‌కు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.869 కోట్ల ఒక లక్ష 53 వేల ఆదాయంతో అంచనా బడ్జెట్‌ను ఆమోదించారు. ఈ మేరకు బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరించిన బడ్జెట్‌కు, రాబోయే ఆర్థిక సంవత్సరానికి అంచనాలను ఆమోదించారు. రాబోయే ఆర్థిక సంతవ్సరంలో రూ.828 కోట్ల 83 లక్షల 42 వేలు ఖర్చులుగాను, రూ.40 కోట్ల 18 లక్షల 11 వేల మిగులు చూపించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.836 కోట్ల, 76 లక్షల 78 వేల 407 ఆదాయం వస్తుందని, ఇందులో రూ.811 కోట్ల 50 లక్ష, 58 వేల 340 రూపాయలు ఖర్చులు, రూ.25 కోట్ల 26 లక్షల 20 వేల 67 మిగులు బడ్జెట్‌తో సవరించిన బడ్జెట్‌ను సమావేశం ఆమోదించింది.

తొలుత సభలో ప్రభుత్వ, జెడ్పీ హైస్కూల్స్‌లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల కోసం రూపొందించిన జగన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ ▶ 2లో

రాతిలో తేమ నాటకంలో ఓ సన్నివేశం

ఆకట్టుకుంటున్న నంది నాటకోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నంది నాటకోత్సవాలలో భాగంగా ఐదో రోజు బుధవారం ఏడు నాటికలను ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, పలువురు జిల్లా అధికారులు ఈ నాటికలను వీక్షించారు. ప్రేక్షకులు కూడాపెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాంత కష్ణమాచార్యులు ప్రపంచతంత్రం, విజ్ఞాన భారతం, అతీతం, కపిరాజు, కొత్తపరిమళం, రాతిలో తేమ నాటికలు ఆకట్టుకున్నాయి. నంది నాటక పోటీల బహుమతి ప్రదానం సభ డిసెంబరు 29 శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని రాష్ట్ర చలనచిత్ర టివి నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఈ నెల 23 నుంచి జరుగుతున్న నాటక పోటీల విజేతల వివరాలు ప్రకటించి, వారికి 73 స్వర్ణ రజిత కాంస్య నందులు ప్రదానం చేస్తామని, ఎన్టీ ఆర్ రంగస్థల పురస్కారం, డావైఎస్ఆర్ రంగస్థల పురస్కార గ్రహీతలకు ఇదే వేదికపైన అవార్డు ప్రదానం చేస్తారని చెప్పారు.

బకాయిలపై యుటిఎఫ్ పోరుబాట 8లో

గుంటూరులో మోకాళ్లపై నిలుచొని నిరసన తెలియజేస్తున్న కార్మికులు, నాయకులు

హామీలు అమలునే కోరుతున్నాం..

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు - రెండో రోజుకు సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా గుంటూరులో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట, పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో బుధవారం కార్మికులు మోకాళ్లపై నిలుచొని నిరసన తెలిపారు. ఈ రెండు శిబిరాల్లో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు మాట్లాడారు. ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో సమాన పనికి సమాన వేతనం ప్రాతిపదికన న్యాయం చేస్తామని పేర్కొన్నారని, కానీ నాలుగున్నరేళ్ల నుండి అమలు చేయలేదని అన్నారు. మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి వెళ్లటానికి ప్రభుత్వమే కారణమన్నారు. సమస్య పరిష్కారం చేసే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ ఒకే విధమైన పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు రెండు ▶ 2లో

నరసరావుపేట శిబిరంలో మోకాళ్లపై కార్మికుల నిరసన

హామీలు అమలునే కోరుతున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

రకాలు జీతాలు అన్యాయమన్నారు. చాలీ చాలని జీతాలతో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు జనసేన రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు నేరెళ్ళ సురేష్, టియన్‌టియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జి.శేషగిరిరావు, రాష్ట్ర నాయకులు నారా జోషి పాల్గొని మద్దతు తెలిపారు. పల్నాడు శిబిరంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.సాల్మన్, కార్మికులు డి.యోహాను, టి.మల్లయ్య, పి.ఏసు, దీనమ్మ, మార్తమ్మ, నరసింహారావు, అల్లాబక్షు, మహేష్, వెంకట్, శేఖర్, సింగ్ పాల్గొన్నారు.

ఎంహెచ్ పీఎస్ నియోజకవర్గ కమిటీ నియామకం

ప్రజాశక్తి మంగళగిరి : మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పిఎస్) మంగళగిరి నియోజకవర్గ కమిటీని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఫారూక్ షిబ్లీ, షేక్ అక్రమ్ నియమించారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ కమిటీని ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా ఎస్‌కె అల్తాఫ్, అధ్యక్షునిగా ఎస్‌కె హనీఫ్ షా ఖాద్రి, ఉపాధ్యక్షులుగా సయ్యద్ రసూల్, ఎస్‌కె బాజి, జనరల్ సెక్రటరీగా హజ్రత్ అలీ, సెక్రటరీగా ఎస్‌కె ఇమామ్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీలుగా ఎస్‌కె ఖాజా మొహిద్దీన్, ఎస్‌కె లాల్ అహ్మద్, కోశాధికారిగా ఎస్‌కె అక్బర్ బాషా, ఈసీ మెంబర్లుగా ఎస్‌కె యాసిన్, ఎస్‌కె బాషా, ఎస్‌కె షరీఫ్, ఎస్‌కె ఆరిఫ్ పాషా నియమితులయ్యారు. ఫిబ్రవరి 4వ తేదీన ఈద్గా ఫంక్షన్ హాల్ ఆవరణలో ముస్లిమ్ మైనార్టీల రాజకీయ చైతన్య సదస్సు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్ అహ్మద్, రాష్ట్ర సలహాదారు ఎస్‌కె షాహీద్ పాల్గొన్నారు.

త్వరలో బస్సుయాత్ర

ప్రజాశక్తి-తాడేపల్లి

ముస్లిమ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ త్వరలో బస్సు యాత్ర నిర్వహిస్తామని వేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ ఆలీ చెప్పారు. బుధవారం తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు కావస్తున్నా విభజన గాయాలు మానలేదని అన్నారు. కులమతాలకు అతీతంగా ఎపి అభివృద్ధి కోసం ప్రజలను చైతన్యవంతం చేస్తూ మేల్కొల్పడానికి బస్సుయాత్ర చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో అవినీతి లేకుండా చూడటంతో పాటు ప్రజలకు అధికారులకు ఉన్న దూరాన్ని తొలగించాలని కోరారు. సమావేశంలో ఐక్యవేదిక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నూర్‌ఖాన్, వివిధ జిల్లాల నాయకులు మౌలాబేగ్, ఎమ్‌డి అన్వర్, అబ్దుల్ రెహమాన్, ఇబ్రహీం, నసీమా సుల్తాన పాల్గొన్నారు.

సందర్శకులకు ప్రసాదాలు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శివ ముక్కోటి సందర్భంగా స్థానిక భగీరథ ట్రస్ట్, గంగా భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో సందర్శకులకు బుధవారం ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ప్రారంభించారు. నాయకులు కె.శివసత్యనారాయణ, జె.ఏడుకొండలు, ఆర్.రాఘవ, ఎన్.గోపాలకృష్ణ, ఎ.రామకష్ణారెడ్డి, వి.విజయ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి ఇంటి గుమ్మం వద్ద వినతిపత్రం

నరసరావుపేటలో అంగన్వాడీల భారీ ప్రదర్శన

ప్రజాప్రతినిధులకు అంగన్'వేడి'

(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడీలను పోలీసులు అడ్డుకున్నారు. యూనియన్ నాయకులు జోక్యం చేసుకొని ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించి తీరుతామని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదని చెప్పి ముందుకు సాగారు. మల్లమ్మ సెంటర్ నుండి గుంటూరు రోడ్డు వైపు ఎమ్మెల్యే ఇంటికి వెళ్తున్న అంగన్వాడీలను పోలీసులు మళ్లీ అడ్డుకున్నారు. రెండు వైపులా ఉన్న మార్గాలలో బారికేడ్లు పెట్టి అడ్డుకోవడంతో పాటు తాళ్లు పెట్టి అంగన్వాడీలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. దీంతో తీవ్రవాదం వాగ్వివాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎట్టకేలకు ఒక అడుగు వెనక్కి తగ్గిన పోలీసులు యూనియన్ నాయకులు కొంతమందిని ఎమ్మెల్యేను కలిసేందుకు అనుమతిచ్చారు. అయితే నివాసంలో ఎమ్మెల్యే లేకపోవడంతో గుమ్మానికి వినతి పత్రం కట్టి వచ్చారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, ఎఐటియుసి రాష్ట్ర సహాయ కార్యదర్శి హెల్డా ఫ్లారిన్స్ మాట్లాడారు. సమ్మె శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, నరసరావుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు న్యాయవాదులతో కలిసి సందర్శించి సంఘీభావంగా మాట్లాడారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్, ఎఐటియుసి నాయకులు కె.రాంబాబు, వి.వెంకట్, సిఐటియు మండల కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, నాయకులు ఎస్.వెంకటేశ్వరరాజు, నిర్మల, కవిత, విజయలక్ష్మి, ఎఐటియుసి నాయకులు శోభారాణి, యు.రంగయ్య, న్యాయవాదులు చంద్ర రాజేశ్వరరావు, ఎం.చంద్రశేఖర్, కెఎస్ఆర్ ఆంజనేయులు, ఏడుకొండలు, కె.ఆనంద్ కుమార్, హనుమంతరావు, కె.విజయ్ కుమార్ పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ బృందం గేయాలు ఆలపించారు.

ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ కార్యాలయం వద్ద ఆందోళన

ఎమ్మెల్యే ముస్తఫాకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రూ.869 కోట్లతో జెడ్పీ బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)

పుస్తకాన్ని హెనీ క్రిస్టినా, కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు లక్ష్మణరావు, కల్పలత, ఎమ్మెల్యే కిలారు రోశయ్య తదితరులు ఆవిష్కరించారు. హెనీ క్రిస్టినా మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉచితంగా ఈ పుస్తకాన్ని అందించాలని, ఎక్కడా విక్రయాలు చేపట్టడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పుస్తకాల పంపిణీలో జెడ్పీటిసిలను భాగస్వామ్యం చేయాలని మూడు జిల్లాల డిఇఒలను ఆదేశించారు.

తుపాను బాధిత రైతులందర్నీ ఆదుకోవాలి : ఎమ్మెల్సీ కెఎస్

ఇటీవల సంభవించిన తుపాను వల్ల నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. జెడ్పీ మూడు జిల్లాల్లో నష్టపోయిన రైతులు ఎంత మంది, పరిహారం ఎంత ప్రతిపాదించారు వంటి వివరాలను అధికారుల్ని అడిగారు. బాపట్ల జిల్లాలో 55,650 హెక్టార్లు, గుంటూరు జిల్లాల్లో 37,370 హెక్టార్లు, పల్నాడు జిల్లాల్లో 2156 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 3వేల హెక్టార్లలో మిర్చి నష్టపోయినట్లు ఎన్యుమరేషన్‌లో గుర్తించినట్లు ఆయా జిల్లాల వ్యవసాయాధికారులు తెలిపారు. బుధవారం సాయంత్రంలోగా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి నివేదికలు ఇస్తామని చెప్పారు. కాగా పల్నాడు జిల్లాలో నష్టం తక్కువ చూపించారని, నష్టపోయిన రైతులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వరికెపూడిశెల, గుంటూరు చానల్ విస్తరణ పనులు ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొని, వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వటం అభినందనీయం అని, అల్పాహారం కూడా ఇవ్వాలని చైర్‌పర్సన్‌ను కోరారు.

డ్వాక్రా రుణాల్లో అవకతవకలను అరికట్టాలి

డ్వాక్రా రుణాల మంజూరులో అవకతవకలపై పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. తొలుత గుంటూరు జెడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు మాట్లాడుతూ వెంగళాయపాలెం గ్రామంలో డ్వాక్రా సంఘాల సభ్యులకు తెలియకుండా అక్కడి సిసి దొంగ సంతకాలతో బ్యాంకు నుండి రుణాలు తీసుకున్నాడని తెలియజేస్తూ కలెక్టర్‌కు ఆధారాలు అందజేశారు. దీనిపై డిఆర్‌డిఎ పిడి స్పందిస్తూ ఈ ఘటనపై విచారణ చేశామని, నివేదిక రాగానే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే కాకుమాను జెడ్పీటిసి మాట్లాడుతూ మండలంలోని సిసి సుబ్బారావు పెద్ద ఎత్తున డ్వాక్రా రుణాల్లో అవకతవకలపై పాల్పడుతున్నారని తెలిపారు. దీనిపై పీడీ స్పందిస్తూ సిసిని సస్పెండ్ చేస్తామని వెల్లడించారు. ప్రత్తిపాతు మండలంలోని గ్రామాల్లో పంచాయితీ నిధులు సుమారు రూ.23 లక్షలు అవినీతి జరిగిందని, తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అమరావతి మండలంలోని 420 ఎకరాల లంక భూముల కేటాయింపుల్లో పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని మండల ఎంపిపి అన్నారు. గ్రామ సభలు పెట్టకుండా సీక్రెట్‌గా కేటాయింపులు చేస్తున్నారన్నారు. పారదర్శకంగా ఉండాలంటే గ్రామ సభల ద్వారానే లబ్దిదారుల కేటాయింపు జరగాలన్నారు. మండలంలో 10 అనధికార లేఅవుట్లపై పది నెలల క్రితం ఫిర్యాదు చేసినా యంత్రాంగం పట్టించుకోవట్లేదని అన్నారు. టీచర్లను బోధనకే పరిమితం చేయాలని, రకరకా ఫొటోలు తీసి పంపించాలని చెప్పటంతో వారి బోధనా సమయం వృథా అవుతుందని కారంపూడి జెడ్పీటిసి అన్నారు. సమావేశంలో బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాంప్రసాదు, బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ సీహెచ్ శ్రీదర్, ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, జెడ్పీ సిఇఒ మోహనరావు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో కొనసాగుతున్న కరోనా పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కరోనా కొత్త వేరియంట్ జె యాన్ 1 ను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ఆసుపత్రి సిద్ధంగా ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం డిఎంఈ డాక్టర్ నరసింహం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీ నుంచి కరోనా పరీక్షల ను ప్రారంభించామన్నారు. 21 న నాలుగు, 23న ఎనిమిది, 24న ఒకటి, 25న 11 , మంగళవారం రెండు పరీక్షలు చేసినట్లు ఆయన చెప్పారు. అయితే ఇంతవరకు ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ఆయన వివరించారు. కరోనా రోగుల కోసం ప్రత్యేకంగా ఓపి ప్రారంభించామని ఆయన చెప్పారు. ఆర్టిపిసిఆర్ ర్యాపిడ్ పరీక్షలను అందుబాటు లో ఉంచామని ఆయన చెప్పారు. 24 గంటల పాటు టెస్టులు అందుబాటు లో ఉంచామని ఆయన చెప్పారు. ప్రమాదకర స్థితి లో ఉన్న కరోనా రోగుల కోసం 20 పడకలను , ఐసియూ లో పడకలను అందుబాటు లో ఉంచామని ఆయన అన్నారు. కోవిడ్ ఓపి కేంద్రం లో 24 గంటల పాటు మెడికల్ వైద్యులు, అత్యవసర వైద్యులు, మత్తు వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా వెంటిలేటర్స్, ఆక్సిజన్ కాన్సిడేటర్స్, డి టైప్స్ సిలిండర్ లు, ఆరు ఆక్సిజన్ ప్లాంట్ లను సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు. ఎవరికైనా అనుమానాలు ఉంటె వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించారు. నిష్ణాతులైన వైద్యులు ఆసుపత్రి లో ఉన్నారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోగులకు మంచి వైద్యం అందిస్తామని అయన చెప్పారు.

ఫిర్యాదులు, అభ్యంతరాలపై 12 వరకు విచారణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భారత ఎన్నికల కమిషన్ తాజాగా విడుదల చేసిన రివైజ్డ్ షెడ్యూల్ మేరకు డిసెంబర్ 9 వ తేది వరకు వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలపై జనవరి 12 వ తేది లోపు సక్రమంగా విచారించి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఫారం 6 లో ఒక దరఖాస్తు , 6 ఏ లో ఒక దరఖాస్తు , ఫారం 7 లో 1075 దరఖాస్తులు, ఫారం 8లో 641 దరఖాస్తులు పరిష్కరించాల్సి వుందన్నారు. సమగ్రంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి వీటిని నిర్ణీత గడువులోపు సంపూర్తిగా పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించామన్నారు. జనవరి 22 వ తేదీన ఫైనల్ పబ్లికేషన్ చేయవలసి వుందని తెలిపారు.

ఫిర్యాదులను వర్చువల్‌గా విచారించండి

ఆర్‌టిఐ జాతీయ చీఫ్ కమిషనర్ హీరాలాల్ సమారియా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సమాచార హక్కుచట్టాన్ని సమర్ధవంతంగా వినియోగించుకోవాలని భారత సమాచార చీఫ్ కమిషనర్ హీరాలాల్ సమారియా కోరారు. మంగళగిరిలోని రాష్ట్ర సమాచార కార్యాలయాన్ని ఆయన బుధవారం సందర్శించారు. సమాచార హక్కుచట్టం ప్రధాన ఉద్దేశ్యాలు, పారదర్శకత, జవాబుదారితనంపై రాష్ట్ర సమాచార కమిషనర్లతో భేటి అయ్యారు. రాష్ట్రంలో సమాచార హక్కుచట్టం అమలు తీరును సమీక్షించారు. ఈఫైలింగ్, వర్చువల్ విధానంలో విచారణలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే 2.జి స్పెక్ట్రం, బొగ్గు కుంభకోణాలు వెలుగు చూశాయన్నారు. ఈ చట్టం తెచ్చిన ప్రభుత్వం ఈ చట్టం అమలు ద్వారానే పడిపోయిందన్నారు. కమిషన్‌కు వచ్చే అప్పీల్సును వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఆర్‌టిఐ చట్టం మనుగడ ఎంతో ఉందన్నారు. ఈ చట్టం అమలుపై ఆటవిడుపు ఉండ రాదని సూచించారు. రాష్ట్రచీఫ్ కమిషనర్ ఆర్.ఎం.బాష, కమిషనర్లు ఐ.రాజా, శామ్యూల్ జోనాథన్, కమిషనర్ సహాయ కార్యదర్శి రియాజ్ సుల్తానా పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయవాది సుధీర్ కుమార్ ఆత్మహత్య

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆర్ధిక భారం,అప్పుల బాధత ప్రముఖ హైకోర్టు న్యాయ వాది కొమ్మవరపు సుధీర్ కుమార్ (47) ఆత్మహత్య చేసు కున్నట్లు పట్టణ ఎస్.ఐ మోహన్ తెలిపారు. ఈయన కథనం ప్రకారం ఈ లాయర్ నివాసం నాదెండ్ల మండలం గణపవరం లోని సాంతి నగర్ అని ఇతనికి భార్య,ఒక పిల్ల వాడు ఉన్నట్లు తెలిపారు. ఈయన హైకోర్టు లాయర్ గా ప్రాక్టీస్ చేస్తూ అనేక రకాలైన ప్రయివేటు వ్యాపారాలు చేసే వారన్నారు. ఈ క్రమంలో పూర్తిగా అప్పులపాలయ్యారన్నారు. ఇతని కుమారుడు ఆశిష్ భరద్వాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అతని కుమార్డు సమాచారం ప్రకారం ఈ నెల ఈ నెల 22వ తేదీనుంచి ఇంటికి రావటం లేదని రెండు రోజులు ఇంటికి రాకపోయో సరికి ఎక్కడికీ అయిన పని మీద వెలికి ఉంటారని అనుకున్నా మని అప్పటికి ఫోన్ చేసిన తీయ లేదన్నాడని అన్నారు. మూడు రోజుల తరువాత కూడా ఇంటికి రాకపోగా ఫోన్ తీయ్యలేదన్నారు. దాంతో తెలిసిన మేర వెతికామని అందులో భాగంగా బుధ వారం కార్యాలయం వద్దకు వచ్చి చూడగా షట్టర్ కిందకు వేసి ఉందని , తాళాలు వేయలేదని, షట్టర్ ఎత్తి చూడగా హుక్కుకి ఉరి వేసు కున్నట్లు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారని అన్నారు. దాని ప్రకారం చీరాల బాస్టాండ్ వద్ద గల కుంజేటి గురునాధం కాంప్లెక్స్ లోని పోస్టు ఆఫీస్ కార్యాలయంలో దగ్గలో గల రూమ్ నం.109 లో ఈ సుధీర్ కుమా ర్ తన కార్యాలయంగా కొన్ని నెలల నుంచి ఉన్నట్లు తెలిపారు. అయితే ఆర్థిక ఇబ్బందులు,అప్పులు, ఇతర కారణాల వల్ల దూర్వ్యసనాలకు అలవాటుపడి అప్పుల వారి బాదలు తాళాల లేక సీలింగ్ ఫ్యాన్ హుక్ కి తాడుతో ఉరి వేసు కుని చనిపోయినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి పంపి, కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మృతుడు కంభంపాటి కోటేశ్వరరావు

సంఘటనా స్థలంలో కారు, ద్విచక్రవాహనం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక కొత్త మార్కెట్ యార్డు వద్ద బుధవారం ఉదయం సుమారు ఎనిమిది గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు రూరల్ సీఐ అశోక్ కుమార్, నాదెండ్ల ఎస్.ఐ. బలరాంరెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం చిల కలూరిపేట కి చెందిన దామి శెట్టి కిషోర్ (43) ప్రముఖ సెల్‌ఫోన్ కంపెనీల వ్యాపారి. కొత్త మార్కెట్ యార్డులో కూరగాయ లు కొనుగోలు చేసి న కిషోర్ తన స్కూటీపై జాతీయ రహదారి పైకి వెళ్లేందుకని రోడ్డుపైకి వస్తుండగా గుంటూరు నుంచి ఒంగోలు వైపు వేగంగా వెళ్తున్న ఇండికా కారు కారు ఆయన వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కిషోర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కారు పల్టీలు కొడుతూ టివిఎస్ఎక్స్ ల్ పై చిలకలూరిపేట వస్తున్న కంభంపాటి కోటేశ్వరరావు (48)ను కూడా ఢీ కొట్టింది. ఇతను నాదెండ్ల మండలం గణపవరం లోని అంబేద్కర్ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతను కూడా అక్కడికక్కడే మృతి చెందాడు. కోటేశ్వరరావుకు భార్య , ముగ్గురు పిల్లలు ఉన్నారు. కారులో డ్రైవర్ బి.శ్యామ్, అతని భార్య, ఒక పిల్ల వాడు ఉన్నారని, వారి స్వల్ప గాయాలయ్యాయని, , ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

మృతుల కుటుంబ సభ్యులకు ఓదార్పు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దామిశెట్టి కిషోర్, కభంపాటి కోటేశ్వర రావుల భౌతిక కాయాలను సందర్శించి నివా ళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సాను భూతి తెలిపారు.మృతుల కుటుంబసభ్యులను వైసిపి చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు పరా మర్శించారు. మృతులకు నివాళులర్పించారు.

కుంటలో పడి ఒకరు మృతి

ప్రజాశక్తి - తాడికొండ

ప్రమాదవశాత్తు కుంటలో పడి వ్యక్తి మతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని కంతేరు గ్రామానికి చెందిన కౌతవరపు అర్జునరావు (50) తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో పశువుల మేత కొరకు పొలం వద్ద గడ్డి కోసుండగా కాలుజారి ప్రమాదవశాత్తు కుంటలో పడి మతి చెందాడు మధ్యాహ్నం కావస్తున్నా. అర్జునరావు ఇంటికి చేరకపోవడంతో తన కుమా రుడు పొలం వద్దకు వెళ్లి చూడగా కుంటలో పడి అర్జున్ రావు మతి చెంది ఉన్నాడు.మతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు, మతుని కుమారుడు జగదీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జి జి హెచ్ కు తరలించినట్లు సిఐ సిహెచ్ ప్రభాకర్ రావు తెలిపారు

హత్య కేసు కొట్టివేత

ప్రజాశక్తి దుగ్గిరాల

మండలంలోని తుమ్మపూడి గ్రామానికి చెందిన వివాహిత వీరంకి శ్రీలక్ష్మి హత్య కేసును బుధవారం జడ్జి కొట్టివేశారు. గత సంవత్సరం ఏప్రిల్ 27 వ తేదీన జరిగిన ఈ హత్య అప్పట్లో ఈ ప్రాంతంలో సంచలనం సష్టించినది. స్థానిక పోలీసులు విచారణ జరిపి ఇద్దరి మీద కేసును నమోదు చేశారు. గుంటూరు మహిళా స్పెషల్ కోర్ట్ మరియు ఐదవ అదనపు జిల్లా కోర్టు జడ్జి కే నీలిమ ప్రాసిక్యూషన్ ముద్దాయిలపై పెట్టిన కేసును నిర్ధారించలేకపోయినదని కేసును కొట్టివేశారు. ముద్దాయిల తరపున లాయర్లు వి రాఘవయ్య వై స్టాలిన్ వై కిషోర్ వాదించగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాసు వెంకటరెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

ప్రజా ఉద్యమాల ఊపిరి గుల్జార్

ప్రజాశక్తి - వినుకొండ

సమాజ మార్పు కోసం నిరంతరం కషిచేసిన అభ్యుదయ వాది కామ్రేడ్ గుల్జార్ అని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల మతి చెందిన పట్టణానికి చెందిన ప్రముఖ హేతువాది, ప్రజా ఉద్యమాల ప్రేమికుడు కామ్రేడ్ గుల్జార్ సంస్మరణ సభ బుధవారం ఉదయం వినుకొండ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. రెడ్డి బోయిన ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో పదవులు రాజకీయ ప్రజా సంఘాల నేతలు పాల్గొని ప్రసంగించారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 60,206
మిర్చి ఎగుమతి	: 57,829
మిర్చి నిల్వ	: 25,782

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 22,000
నెం.5	13,800 - 17,000
273	13,500 - 19,200
341	9,000 - 19,000
4884	15,000 - 17,500
నాన్ ఎసి	
తేజ	9,500 - 23,500
బడిగి	9,500 - 23,000
దేవనూరు డీలక్స్	10,000 - 20,000
తాలుకాయలు	5,000 - 13,500
ఎసి	
334	10,500 - 21,500
నెం.5	13,000 - 17,000
341	12,000 - 18,000
తేజ	10,300 - 23,000
బడిగి	12,500 - 23,000
తాలుకాయలు	6,000 -12,000

ఉత్సాహంగా 'ఆడుదాం-ఆంధ్ర'

ఆడుదాం - ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్న ఎంపి సురేష్

ప్రజాశక్తి - తుళ్లూరు

లింగాయపాలెం సచివాలయం పరిధిలో ఉద్ధండ్రాయునిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న ఆడుదాం - ఆంధ్ర క్రీడలను బుధవారం బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్,కోనసీమ జిల్లా ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ మాట్లాడుతూ, గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి వారిని ప్రపంచానికి పరిచయం చేయటం ఆడుదాం - ఆంధ్ర ఉద్దేశ్యమని అన్నారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేలు మాట్లాడుతూ, క్రీడలను గ్రామీణ యువత ఉపయోగించుకొని ప్రతిభావంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాయపాలెం గ్రామ సచివాలయం సెక్రటరీ జొన్నలగడ్డ విపిన్ బాబు, సచివాలయం సిబ్బంది,గ్రామస్తులు పాల్గన్నారు.

కీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తెనాలి

యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు కొనసాగుతున్నాయ. క్రికెట్, వాలిబాల్, కబడ్డీ,ఖోఖో వంటి ఔట్ డోర్ పోటీలు స్థానిక విఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో, మార్కెట్ యార్డులోనూ కొనసాగుతున్నాయి. పోటీలను స్పెషలాఫీసర్ గాయత్రి పరిశీలించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ క్రీడా ప్రాంగణంలో క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. వచ్చేనెల 30 వరకూ పోటీలు కొనసాగుతాయన్నారు. కమిషనర్ ఎం.జస్వంతరావు మాట్లాడుతూ పట్టణంలోని 40 వార్డులకు సంబందించి 47 సచివాలయాల పరిధిలో పోటీలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, పిఈటిలు పాల్గొన్నారు.

సమస్య లేకుండా సమన్వయం చేసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయాల వారీగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ విభాగాల్లో రిజిస్టర్ చేసుకున్న క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటున్నారని, పోటీలకు అవసరమైన కిట్స్ కూడా అందించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు తమ టీంకి మ్యాప్ చేసిన మైదానానికి కేటాయించిన సమయానికి రావాలన్నారు. నోడల్ అధికారులు పోటీల నిర్వహణ, ఫలితాల వెల్లడిపై ఎప్పటికప్పుడు శాప్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అడ్మిన్ కార్యదర్శులు సచివాలయంలో రిజిస్టర్ చేసుకున్న టీంలు నిర్దేశిత సమయానికి వచ్చేలా పర్యవేక్షణ చేసుకోవాలన్నారు. ఎవరైనా మైదానాల వద్ద అప్పటికప్పుడు తాము కూడా ఆడతాము అంటే వారిని స్పాట్ రిజిస్టర్ చేయాలని నోడల్ అధికారులను ఆదేశించారు. క్రీడలను చూడడానికి వచ్చే ప్రేక్షకులకు కూడా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదే శించారు. నోడల్ అధికారులు, డిప్యూటీ కమిషనర్లతో నగ రంలో జరిగే ఆడుదాం ఆంధ్రా పోటీల నిర్వహణలో ఏ సమస్య లేకుండా సమన్వయం చేయాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు.

బ్రహ్మానందపురంలో

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను రెండో రోజు పట్టణంలోని బ్రహ్మానందపురంలో నిర్వహించారు. కబడ్డీ ఇతర ఆటల పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ బి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ యువతను ప్రోత్సహించడానికి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాజీ కౌన్సిలర్లు ఎండి గోరెబాబు, దర్శి విజయశ్రీ, సిహెచ్.స్నేహసంధ్య, సుబ్బారావు, ఎం.మనోహర్ పాల్గొన్నారు.

లక్ష్మణ దత్తు జయంతి వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల

కెసిపి సంస్థల ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వెలగపూడి లక్ష్మణ దత్తు 86వ జయంతి వేడుకలను కెసిపి సంస్థ ఆధ్వ ర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కెసిపి సిమెంట్స్ సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ కెసిపి సంస్థలను ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థలుగా తీర్చిదిద్దిన ఘనత లక్ష్మణ దత్తుకు దక్కుతుందని అన్నారు సంస్థలలో నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట వేస్తూ క్వాలిటీ కి కేరాఫ్ అడ్రస్ గా కెసిపి సంస్థలను ఆయన నిలబెట్టారని వెంకటరమణ కొని యాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అంకితభావంతో పనిచేస్తూ సంస్థలను అభివృద్ధి పథంలో నడిపేందుకు అందరూ కృషి చేయాలన్నారు కెసిపి సంస్థల్లో పనిచేసే ప్రతి కార్మికునికి ఉద్యోగికి ఒక భరోసా కల్పిస్తుందని నమ్మకం కలిగేలా యాజమాన్యాల పనితీరును లక్ష్మణ దత్తు మెరుగుపరిచారని అన్నారు .కార్యక్రమంలో కెసిపి అధికారులు కోటేశ్వరరావు వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బంది కలిగించే చర్యలను సహించం

ప్రజాశక్తి-దుగ్గిరాల

ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలు అయినా సహించబోమని డిఎస్పి, దుగ్గిరాల ఇన్చార్జి ఎస్ఐ ఏ గీత అన్నారు .స్థానిక పోలీస్‌స్టేషన్లో బుధవారం మండలంలోని గ్రామా లకు చెందిన సర్పంచులతో సమావేశం నిర్వ హించారు. 31వ తేదీన మైకులకు డీజే లకు సౌండ్ బాక్స్ లకు ఎటువంటి పర్మిషన్లు ఇవ్వలేదని, రాత్రి పూట తాగి వాహనాలపై తిరిగితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

12 వరకు క్లైమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమీక్షలో కలెక్టర్, డిఆర్‌ఒ

ఓటరు జాబితాపై క్లైములు, అభ్యంతరాలను జనవరి 12వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం – 2024లో భాగంగా సంబంధిత అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం జరిగింది. 22వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని వివరించారు. జిల్లాకు చెంది స్థానికంగా ఓటు కలిగి ఉండటంతో పాటు ఇతర ప్రాంతాలతో ఓటు హక్కు కలిగి ఉన్నవారి సమాచారం ఉంటే అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి , వినాయకం, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఈ నెల23, 24వ తేదీలలో నరసరావుపేట లో జరిగిన పల్నాడు బాలోత్సవంలో చిలకలూరి పేట పట్టణంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆరు విభాగాలలో ప్రతిభ కనబరిచారని ఎంఇఒ లక్ష్మీ చెప్పారు. స్థానిక మర్రి చిన్నా రెడ్డి డొంకలో గల మున్సిపల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం.ఈ.ఓ మాట్లాడుతూ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ద్వితీయ,తృతీయ స్థానం అన్ని విభాగాలలో(స్కిట్. ఫాన్సీ డ్రెస్ జానపద కళారూపాలు. అభినయ గేయాలు. రైమ్స్ సోలో సాంగ్) కన్సోలేషన్ లో ప్రథమ ద్వితీయ తతీయ స్థానాలు సాదించడం అభినందనీయం అన్నారు. మెడల్స్ వేసి సర్టిఫికెట్స్ అందించి విద్యార్థులను అభినందించా మన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏ విషయం లోనూ తక్కువ కాదని నిరూ పించారన్నారు. విద్యార్థులతల్లి దండ్రులు పాఠశాలల విద్యార్థుల నమోదు లో సహకరించాలని అన్నారు. విద్యార్థులు ఇన్ని బహుమతులు సాధించేందుకు కృషి టీచర్ కుమారిని అభినందించారు.అనంతర పేరెంట్స్ కమిటీ చైర్మన్ యం సురేంద్ర రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుధ ఉపాధ్యాయులు, పోటు శ్రీని వాసరావు, ఎ..నీలిమ, టీచర్స్, విశ్వప్రసాద్ అప్పారావు, పాల్గొన్నారు.

గ్రేడ్-1 ఫార్మసిస్ట్ పద్మావతికి సన్మానం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి ఏరియా హాస్పిటల్ లో గ్రేడ్ వన్ ఫార్మసిస్ట్ గా పని చేస్తున్న పద్మావతి కందుకూరు ఫార్మసీ సూపర్వైజర్ గా పదోన్నతి పొంది వెళుతున్న సందర్భంలో బుధవారం వీడ్కోల సభ నిర్వహించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ లక్ష్మణ్‌రావు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ పద్మావతి సేవలను కొని యాడారు. ఎంతో నిబద్ధతతో పనిచేశారని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంవో శోభారాణి, గైనకా లజిస్ట్ డాక్టర్ సుష్మ, నర్సింగ్ సూపర్డెంట్ రాధ, మెడికల్ సూపర్వైజర్ విజయలక్ష్మి, డాక్టర్లు,స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు

వినుకొండలో..

సత్తెనపల్లిలో..


పిడుగురాళ్లలో..

అడ్డంకులను అధిగమించి అంగన్వాడీ ఆందోళనలు

ప్రజాశక్తి - వినుకొండ

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియుసి, ఎఐటియుసి ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందించే కార్యక్రమానికి పిలుపులో భాగంగా ఏఐటియుసి జిల్లా కోశాధికారి ప్రసన్న కుమారి అధ్యక్షతన అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాన్ని ఎండగడుతూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక కొత్తపేటలోని లాయర్ స్ట్రీట్ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇంటి వద్దకు చేరుకున్నారు. వినుకొండ సిఐ ఎస్ సాంబశివరావు ఆధ్వర్యంలో పోలీసు బలగాలు ఎమ్మెల్యే ఇంటి వద్ద మొహరించారు. ఎమ్మెల్యే ఇంటి ముఖద్వారం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి అంగన్వాడీలను అడ్డుకోవడంతో వారు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే పిఎకి వినతిపత్రం ఇచ్చి వెళ్లాలంటూ పోలీసులు తెలపడంతో అందుకు అంగన్వాడీలు నిరాకరించారు. 'ఎమ్మెల్యే రావాలి' అంటూ నినాదాలు చేశారు. పోలీ సులు, సిఐటియు, ఎఐటియుసి, అంగ న్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు చర్చ అనంతరం ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి వినతి పత్రాన్ని అందించేందుకు పోలీసులు అనుమతించారు. నాయకులతో పాటు అంగన్వాడి క్లస్టర్లు సభ్యులు కలిసి ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళుతుండగా అంతలో అకస్మాత్తుగా ఆయనే అక్కడకు చేరుకున్నారు.

ఎమ్మెల్యే, అనుచరుల దురుసు ప్రవర్తన

సిఐటియు, ఎఐటియుసి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సమక్షంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి ఎఎల్ ప్రసన్నకుమారి అంగన్వాడీల సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవిస్తూ పక్కనే ఉన్న సిఐటియు నాయకులు కె.హనుమంత్ రెడ్డిని వివరించాలని ఆమె కోరారు. 'మీరే ఎమ్మెల్యేకి చెప్పండి' అని మాట్లాడుతున్న క్రమంలో ఒక్కసారిగా ఎమ్మెల్యే వారి పట్ల దురుసుగా వ్యవహరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్ రెడ్డి పై ఆగ్రహిస్తూ అసభ్యంగా దూషించారు. ఇదేమిటని ప్రశ్నిస్తున్న హనుమంత్‌రెడ్డిపై ఎమ్మెల్యే, అతని అనుచరులు దాడి చేయబోయారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి అంగన్వాడీలను, హను మంత్ రెడ్డిని కింద పడే విధంగా నెట్టారు. ఎమ్మెల్యే అనుచరులు దూషిస్తూ దాడి చేయబోగా అంగన్వాడీలు, హనుమంత్ రెడ్డిని చుట్టుముట్టి అడ్డుకున్నారు. అడ్డ వచ్చిన అంగన్వాడీ కార్యకర్త ఎలిజిబెత్‌ను గొంతు పట్టుకుని, అడ్డ వచ్చిన మరో అంగన్వాడి హెల్పర్ కరి మున్నిపై దాడి చేయడంతో చేతికి బలమైన గాయమైంది. అంగన్వాడీలన ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు దుర్భా షలాడారు.

ఎమ్మెల్యే దాడి దుర్మార్గం

అంగన్వాడీలపై, హెల్పర్లు, సిఐటియు నాయకులపై దాడి ఘటనను ఎఎల్ ప్రసన్నకుమారి, ఎఐటి యుసి నాయకులు సారమ్మ ఖండించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రద ర్శించి అంగన్వాడీల పట్ల దురుసుగా వ్యవ హరించారన్నారు. అంగన్వాడీల ఉద్య మాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రించారు.

విన్నవిస్తే దాడి చేస్తారా ?

అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడటాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. హనుమంత్ రెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు ఎఐటియుసి నాయకులు మారుతి వరప్రసాద్, బూదాల శ్రీను ఖండించారు.

ఎమ్మెల్యే బేషరతుగా క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డిని దూషించడం ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికి తగదని దీనిపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సిఐటియు నాయకులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్ డిమాండ్ చేశారు. స్థానిక పల్నాడు విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ కార్మిక సంఘాల నాయకులపై దౌర్జన్యాలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివ కుమారి, సిఐటియు నరసరావుపేట మండల అధ్యక్షులు షేక్. సిలార్ మసూద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

స్థానిక మంత్రి అంబటి రాంబాబును కలసి తమ గోడును తెలిపేందుకు స్థానిక తాలూకా నుండి మంత్రి కార్యాలయం వద్దకు బయలుదేరిన ర్యాలీని పోలీసులు అడ్డుకుంటారనే విషయాన్ని ముందుగానే గమనించిన నిరసనకారులు, ర్యాలీని మరోమార్గం వైపు మళ్లించారు. ఇది గమనించిన పోలీసులు కేరళ హెూటల్ వద్ద బారికేడ్లను అడ్డుగాపెట్టారు. అనుమతి ఇవ్వమని పోలీసులు, వెళ్ళాల్సిందేనని నిరసనకారులు పట్టుబట్టడంతో తోపులాట జరిగింది. ఈ ఘటనలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా అధ్య క్షులు గుంటూరు మల్లేశ్వరి మల్లేశ్వ రితో పాటు పలువురు అంగన్వాడీ మహి ళలు కింద పడ్డారు. మంత్రికి వినతిపత్రం ఇవ్వకుండా తాము వెనుకకు వెళ్లేది లేదని అంగన్వాడీ మహిళలు పోలీ సులతో వాగ్వావాదానికి దిగారు. సంఘీ భావం తెలిపేందుకు అక్కడకు వచ్చిన సిఐటియు మండలం కార్యదర్శి పెం డ్యాల మహేష్ , డివైఎఫ్ఐ పట్టణ నాయకులు రాజ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. ర్యాలీగా కాకుండా ముఖ్య మైన నాయకులను కొందరిని మాత్రమే అనుమతిస్తామని రూరల్ సిఐ తెలపగా దానికి మహిళలు అంగీకరించలేదు. అక్కడే బైఠాయించారు. పల్నాడు జిల్లా సిపిఎం నాయకులు ఘటన స్టలికి చేరు కుని సంఘీభావం తెలిపారు. ర్యాలీతో మంత్రి కార్యాలయం వరకు వెళ్తామని, అంగన్‌వాడీ ముఖ్యనేతలే మం త్రి పిఎను కలసి వినతిపత్రం ఇస్తారని పోలీసులకు నాయకులు చెప్పారు. అనంతరం ర్యాలీ మంత్రి కార్యాలయం వరకు రాగానే అంగ న్వాడీ ముఖ్యనేతలు మంత్రి పిఎను కలసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ సెక్టార్ నాయకులు అహల్య , విమల, ధనలక్ష్మి , వీరమ్మ, సుజాత, అంజలి, జ్యోతి, చాముం డేశ్వరి, వెంకటలక్ష్మి ఐద్వా నాయకులు డిఐ విమల పాల్గొన్నారు

చిలకలూరిపేటలో..

క్రోసూరులో..

మాచర్లలో ఎమ్మెల్యేకు వినతి..

అమరావతిలో

ప్రజాశక్తి-అమరావతి

స్థానిక శ్రీ అమరేశ్వర దేవస్థానం నుండి అంగ న్వాడీలు నిరసన ర్యాలీ నిర్వహించారు. సత్తెనపల్లి రోడ్డు క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మండల సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు, అంగన్వాడీలు, సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్(సిఐటియు) యూని యన్ ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి మంత్రి విడుదల రజిని కార్యాలయం వరకు అంగన్వాడీలు ర్యాలీ నిర్వ హించారు. మంత్రి అందుబాటులో లేని కారణంగా ఆఫీస్ బ్యారర్ బాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఎఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్.శుభాని,జిల్లా కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షులు జాష్టి నాగ రామాం జనేయులు పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు అంగన్వాడీల యూనియన్ అధ్యక్షురాలు జి. సావిత్రి, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ అధ్య క్షులు ఎస్.లూథర్,ఎం.విల్సన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక బంగ్లా సెంటర్ నుంచి బ్యాంక్ సెంటర్ మీదుగా ఎమ్మెల్యే ఆఫీస్ వరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం నాయకులు ఏపూరి గోపాలరావు హాజరై స్థానిక ఎమ్మెల్యే ఆఫీస్ ముందు కూర్చొని అంగన్వాడీలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి. శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వర్లు, సంపత్ వెంకట కృష్ణ,షేక్ బాబు, రైతు సంఘం నాయ కులు బి.నాగేశ్వరరావు అంగన్వాడి నాయకులు డి.శాంతమణి, షేక్ హాజర, శివరంజని, వెంకటరమణ, వెంకట రమణ, కవిత, దేవకుమారి,మల్లేశ్వరి, సుమతి, ప్రమీల, జ్యోతి, భవాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-క్రోసూరు

యూనియన్ ఆధ్వర్యంలో క్రోసూరులోని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆఫీసు ప్రతినిధి తేల్లూరి అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు జి.రవిబాబు, యూనియన్ నాయకులు జయలక్ష్మి, శోభ. మెరీనా అనురాధ, విజయనిర్మల,మల్లేశ్వరి, మాధవి భాయి, రెహనా, మంగమ్మ, నాగ రత్నం, నిర్మల పాల్గొన్నారు

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో నిశిబిరాన్ని సంఘ నాయకురాలు ఉషా రాణి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అం గన్ వాడీ యూనియన్ నాయకులు ఇందిరా, కాకర్ల పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గా శివలక్ష్మి, రుక్మిణి, జయలక్ష్మి, శివపార్వతీ, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లేశ్వరి,యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు జెవికెఎస్ ప్రసాద్, ఎ.నాసంరెడ్డి, నజీర్, యువి రావు, బాలాజీనాయక్, పి. రామారావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఇల్లు ముట్టడి.. ఎమ్మెల్యేలకు వినతులు

ప్రజాశక్తి మంగళగిరి

జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. బుధవారం నాటికి సమ్మె 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మంగళగిరి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు నివాసాన్ని ముట్టడించారు. ఎమ్మెల్సీ లేకపోవడంతో పిఎకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడారు.మాట్లాడుతూ అంగన్వాడిల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో అంగన్వాడీల సత్తా ఏంటో చూపుతారని అన్నారు. నాయకులు వి.దుర్గారావు, వై.కమలాకర్, జె.బాలరాజు, ఎం.బాలాజీ, అంగన్వాడి యూనియన్ నాయకులు హేమలత, కిరణ్మయి, పి ఫాతిమా, వినీల, రుక్మిణి, భూలక్ష్మి, సుజాత, మేరీ రోజమ్మ, జయ, సరళ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

దీక్ష శిబిరాన్ని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి ఆమె సందర్శించి మద్దతుగా మాట్లాడారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. పరిష్కారం కాకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం శిబిరం నుంచి మంగళగిరి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఇంటి వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక వియస్సార్ కళాశాల ఎదురుగా సమ్మె శిబిరం నుండి ప్రదర్శనగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కార్యాలయం వద్దకు వెళ్లారు. ఎమ్మెల్యేకు తమ సమస్యలను వివరించి వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. సమ్మెకు విఘాతం కలిగించకుండా పోలీసులకు ఆదేశాలిచ్చామని చెప్పారు. నాయకులు ఎవిఎన్ కుమారి, పి.పావని, అనూరాధ, కె.నాగలక్ష్మి, రంగ పుష్ప, డి.కళాధరి, శాంతకుమారి, లావణ్య, రాధాకుమారి, హసీనబేగం, ధనలక్ష్మి, సుజాత, రత్నకుమారి, సిపిఎం నాయకులు కె.బాబుప్రసాద్, రైతు సంఘం నాయకులు ఎం.శివసాంబిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు వినతిపత్రం ఇచ్చారు. సమస్యలను సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. నాయకులు ఎన్‌వి సుకన్య, రత్న మంజుల, విజయలక్ష్మి, లావణ్య, సౌమ్య, సిఐటియు మండల కార్యదర్శి రమేష్‌బాబు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా దీక్ష శిబిరాన్ని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - తాడికొండ

సమ్మె శిబిరం కొనసాగింది. సిఐటియు, పెన్షనర్లు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి, పెదకాకాని రూరల్

స్థానిక సెంటర్లో సమ్మె శిబిరం కొనసాగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.శివాజి మాట్లాడారు.

ఎఎన్‌యు పాలకమండలిలో పలు కీలక నిర్ణయాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ తెలిపారు. పాలనాపరమైన పదవుల్లో ఎటువంటి మార్పులు జరగలేదన్నారు. అధ్యాపకులకు సంబంధించిన పాత సర్వీస్ కలిపే విషయంలో ఏపీ ఉన్నత విద్య మండలి సూచించిన నిబంధనల ప్రకారం అధ్యాపకుల వివరాలు అందించేందుకు పాలక మండలి నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. హెచ్.ఆర్.ఎం విభాగం పేరును వచ్చే ఏడాది నుంచి ఎంబీఏ హెచ్‌ఆర్‌ఎంగా మార్పు చేసేందుకు పాలకమండలి ఆమోదించినట్లు వెల్లడించారు. వర్సిటీ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, కాంట్రాక్టు ఉద్యోగులకు మరో ఏడాది కాలం కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, పాలకమండలి సభ్యులు ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపారాణి, ప్రొఫెసర్ కె.సుమంత్ కుమార్, ప్రొఫెసర్ వి.జగదీష్ నాయక్, డాక్టర్ సాహెద అక్తర్, డాక్టర్ జోత్స్నకుమారి, వి.వెంకటేశ్వర్లు, ఇండ్ల రాధా పాల్గొన్నారు.

పెంచిన వేతనాల అమలు కోసం ఒప్పంద పత్రాలు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజవర్గంలో పెంచిన చేనేత వేతనాల అమలు చేయాలని చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కొంతమంది మాస్టర్ వీవర్స్‌కు ఒప్పంద పత్రాలను అందజేశారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా చేనేత కార్మికులకు వేతనాలు పెంచాలని మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ సభ్యులకు చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ వినతిపత్రం గత నెల 16న అందించింది. వేతనం పెంచుతున్నట్లు గతనెల 20న ఒప్పందం కుదిరింది. అయితే ఒప్పంద పత్రాలు తమకందలేదంటూ కొంతమంది మాస్టర్ వీవర్స్ చెప్పడంతో వారికి పత్రాలను అందించారు. రెండ్రోజుల తర్వాత మాట్లాడుకొని చెబుతామని మాస్టర్‌వీవర్స్ అన్నారు.

కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ పి.బాలకృష్ణ, సభ్యులు పి.నాగేశ్వరావు, కె.కోటేశ్వరరావు, బి.మోహన్‌రావు, ఎస్.నరసింహారావు, డి.రామారావు, బి.గిరి, బి.బాలతోడేరు పాల్గొన్నారు.

రానున్న వంద రోజులు కీలకం : లోకేశ్

ప్రజాశక్తి-తాడేపల్లి : రాబోయే వంద రోజులు కీలకమైనవని, టిడిపి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. శాసన సభ ఎన్నికల్లో ప్రత్యర్థి ఎవరైనా లోకేశ్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు నియోజకవర్గ సమన్వయకర్త ఎన్.అబద్దయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం తాడేపల్లి సిఎస్‌ఆర్ కల్యాణ మండపంలో మంగళగిరి నియోజకవర్గ విస్తృత సమావేశం జరిగింది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో

స్వల్ప తేడాతో ఓటమి పాలైనా ఇప్పటి వరకూ ప్రజలతోనే మమేకమై ఉన్నానని చెప్పారు. అధికారంలో లేకపోయినా 27 సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు పి.శ్రీనివాసరావు, టి.జానకీదేవి, వి.వెంకట్రావు, కె.శేషు, రామారావు పాల్గొన్నారు.

పీజీ సెట్ స్పాట్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో ఏపీ పీజీ సెట్-2023 ప్రవేశాలకు సంబంధించి స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు పీజీ ప్రవేశాల సంచాలకులు డాక్టర్ జి. అనిత తెలిపారు. ఎంఎ, ఎం కామ్, ఎంఎస్సీ, ఎంఈడి, ఎంపిఈడి కోర్సులలో ప్రవేశాలు ఉంటాయని ఆమె వెల్లడించారు. ఈనెల 29వ తేదీలోగా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంఎ, ఎం.కామ్ ఎం.ఇడి కోర్సులు ఆర్ట్స్ కళాశాలకు, ఎంపీ ఈడి కోర్సు ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలకు, ఎంఎస్సీ కోర్సులు సైన్స్ కళాశాల కిందకు వస్తాయని తెలిపారు. వివరాలకు www.anu.ac.in వెబ్సైట్‌ను సంప్రదించాలని డాక్టర్ అనిత తెలిపారు.

విలేకర్లతో మాట్లాడుతున్న కేశన శంకరరావు

కులగణన చేయకుంటే భంగపాటు తప్పదు

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో తక్షణమే బిసి కులగణన చేయకుంటే రాబోయే ఎన్నికల్లో బిజెపి భంగపాటు తప్పదని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. బుధవారం చుట్టుగుంటలోని బిసి సంఘం కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. పాలకుల ఓబిసి వ్యతిరేక ఆలోచనా ధోరణి వల్ల తీవ్రంగా నష్టపోయారన్నారు. ఓబిసిలకు 27 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 1990లో అప్పటి ప్రధాని విపి సింగ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఈ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అగ్రకులాలు ప్రచారం చేపట్టాయని, తెరవెనుక ఆర్ఎస్ఎస్, ప్రత్యక్షంగా బిజెపి ఉందన్నారు. సామాజిక అసమానతలు తొలగిపోవాలంటే కులగణన తప్పనిసరి అన్నారు. కుల గణనతోనే ఓబిసి వాస్తవ లెక్కలు వెలుగులోకి వస్తాయని, అప్పుడే వారి అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రణాళికలు రచించటం సాధ్యం అవుతుందని అన్నారు. కుల గణన వల్ల కులాల మధ్య విభేదాలు వస్తాయని ఆర్ఎస్ఎస్ పెద్దలు చెబుతున్నారని, ఇటీవల ప్రధాని మోడి కులాల ముసుగులో ప్రతిపక్షాలు మత విచ్చిన్నం చేస్తున్నాయని, తన మనసులో మాట చెప్పకనే చెప్పారని విమర్శించారు. 2024 ఫిబ్రవరిలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనైనా ఓబిసి జనాభా గణన చేయకుంటే ఎన్నికల్లో బిజెపికి భంగపాటు తప్పదన్నారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, జిల్లా అధ్యక్షులు పి.మహేష్, నాయకులు కె.హనుమంతరావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సిబార్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

సిబార్ దంత వైద్య కళాశాల అత్యంత ప్రమాణాలతో, విలువలతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ బాబ్జి అన్నారు. బుధవారం మండల పరిధిలోని తక్కెళ్లపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కళాశాల ప్రగతిని డీన్ డాక్టర్ ఎల్.కృష్ణ ప్రసాద్ వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బివి.రమణారెడ్డి పట్టభద్రులందరిలో ప్రమాణం చేయించారు. వివిధ విభాగాలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. పాలక మండల సభ్యులు డాక్టర్ ఎల్. డైరెక్టర్ సుబ్బారావు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కృష్ణమోహన్, వైస్ డీన్ డాక్టర్ ఎం.ప్రకాష్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే సమ్మె ఉధృతం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోనందుకే సమ్మెకు దిగాల్సి వచ్చిందని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమా మహేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత రెండు రోజులుగా మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె బుధవారానికి రెండో రోజు చేరుకుంది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమస్య శిబిరాన్ని ఆయన సందర్శించి వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. శిబిరాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వేరే ప్రత్యామ్నాయ మార్గం లేక సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులను వారి నైపుణ్యాల మేరకు వేతనాలు ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు కూడా పారిశుద్ధ్య కార్మికులతో పాటుగా హెల్త్,రిస్క్ అలవెన్స్ అందించాలని తదితర డిమాండ్ల చేస్తున్న సమస్య పరిష్కారం అయ్యేవరకు కొన సాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లిపల్లి ముత్యాల రావు, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లేశ్వరి, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, డివైఎఫ్ఐ నాయకులు జడ రాజ్ కుమార్ తదితర నాయకులు ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించి మున్సిపల్ కార్మికులకు తమ మద్దతు తెలిపారు. భవిష్యత్తులో కొనసాగబోయే సమ్మెకు తమ సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తామని ఈ సందర్భంగా వారు చెప్పారు. రెండవ రోజు సమ్మె శిబిరంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం హరిపోతురాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు మామిడి జగన్నాథ రావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు వంగిపరపు చంద్రకళ ,మున్సిపల్ యూనియన్ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు చింతగుంట్ల చిన్న వెంకయ్య ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మాచర్ల

నిరవధిక సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన రిలే దీక్షల శిబిరాన్ని సిఐటియు నాయకులు బండ్ల మహేష్ ప్రారంభించారు. మహేష్ మాట్లాడుతూ సమ్మె వలన ప్రజలకు కలిగే అసౌకర్యాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె రమణ, అనసూయ, బత్తుల చిన్నమ్మాయి, లక్ష్మీదేవి, దేవళ్ళ రమణ, ఇసాకు, ఆంజమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- దాచేపల్లి

దాచేపల్లి మునిసిపల్ కార్మికులు మోకాళ్ళ దండ వేసి నిరసన తెలిపారు . స్థానిక లైబ్రరీ సెంటర్ వద్ద టెంట్ వేసి కార్మికులు తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తాము ఇచ్చిన హామీలు నిరవేర్చాలని అప్పటి వరకు సమ్మె కొన సాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. మునిసిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి శామ్యూల్, కార్మికులు ఏబు, వెంకటేష్ , గోపి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక ఐలాండ్ సెంటర్‌లో పారిశుద్ధ కార్మికులు సమ్మె శిబిరంలో మోకాలుపై నిలబడి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు నష్టం చేసే మూడు చట్టాలు తీసుకొస్తే వాటిని రద్దు చేసే వరకు రైతులు పోరాడారని గుర్తుచేశారు. అదేవిధంగా కార్మికులు, రైతులను ఆదర్శంగా తీసుకొని విజయం సాధించే వరకు పోరాడాలని. పిలుపు నిచ్చారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే దశల వారిగా ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తెలకపల్లి శ్రీనివాస రావు పారి శుధ్య కార్మికులు కె.సీతా రామయ్య, ప్రతాపు, కొండలు, సుజాత, అనంతలక్ష్మి, మరియమ్మ, మార్తమ్మ, గుర వయ్య, నాగయ్య, సురేంద్ర పాల్గొన్నారు.

సత్తెనపల్లిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద శిబిరంలో మాట్లాడుతున్న కె. ఉమామహేశ్వరరావు

మాచర్లలో..

పిడుగురాళ్లలో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

దాచేపల్లిలో..

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

అన్ సెటిల్డ్ భూముల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో అన్ సెటిల్ద్ భూములు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట శివ అతిథి గృహంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి, పుష్పగిరి మాత్ చంద్రమౌళి, తహశీల్దార్ రమణ నాయక్, గ్రామ పెద్దలతో మాట్లాడారు. అన్ సెటిల్ గా ఉన్న భూములు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎప్పటినుండో పరిష్కారం కానీ ఇటు వంటి సమస్యలకు, అగ్రహారం భూములకు స్థానిక ఎమ్మెల్యే, చంద్రమౌళి చొరవతో వేలాది మంది భూముల లబ్ధిదారులకు ఉపయోగపడతుందన్నారు. భవిష్యత్ తరాలకు ఈ సమస్య ఎంతో పరిష్కారం చూపుతుందని చెప్పారు.

టిడిపి నాయకులతో పుల్లారావు సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకూ న్యాయం చేస్తామని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పండరీ పురంలో గల క్యాంపు కార్యాలయంలో చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, నాదెండ్ల మండలాల క్లస్టర్ ఇన్‌ఛార్జులు, టిడిపి నాయకులతో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆందోళనలు చేస్తుంటే 'ఆడుదాం ఆంధ్రా' అంటూ పరిహాసం చేస్తున్న జగన్‌ను సాధ్యమైనంత త్వరగా ఇంటికి సాగ నంపాన్నారు.

రెవిన్యూ అధికారి వినాయకంకు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నేతలు

ఓట్ల అక్రమాలపై చర్యలకు వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగి ప్రజాబలంతో గెలిచే ధైర్యం లేక ఓటమి భయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓట్ల అక్రమాలతో గెలిచేందుకు కుట్రలు పన్నాడని సత్తెనపల్లి,నరసరావుపేట నియోజకవర్గాల టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ, డాక్టర్ చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు.ఈ మేరకు ఓటర్ జాబితాలోని అక్రమాల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎలక్టోరల్ అధికారి, డీఆర్వోలకు ఫిర్యాదు చేశారు.సత్తెనపల్లి,నరసరావుపేట నియోజకవర్గాల్లో డబుల్ ఎంట్రీ ఓట్లు,డెమోగ్రాఫీ సిమిలరీ ఎంట్రీస్ , ఫోటో సిమిలరీ ఎంట్రీస్,ఒకే కుటుంబంలోని ఓట్లు వేర్వేరు ప్రాంతాల్లో ఉండడం పై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారుపల్లి విశ్వేశ్వర రావు, సైదారావు, రాపర్ల జగ్గారావు,కడియం కోటి సుబ్బారావు,కొవ్వూరు బాబు,మన్నన్ షరీఫ్, మీరవాలి, మాబు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'..గొప్ప వేదిక

క్రీడాకారులతో కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మట్టిలో మాణిక్యాలను గుర్తించి ఆపై వారిని జాతీయ,అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దాలనే ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని చాగంటివారిపాలెంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ బుధవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులతో క్రీడా స్ఫూర్తి ప్రతిజ్ఞ చేయించారు. కీడాకారులను ప్రోత్సహించేలా క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజకుమారి, తహశీల్దార్ భవానీ శంకర్,ఎంపిడివో పుట్టారెడ్డి,ఎంఇఓ ఒంగోలు రాజు, హెచ్‌ఎమ్ నాగేంద్రమ్మ,చాగంటివారిపాలెం సర్పంచ్ పీలా గాయత్రీ లక్ష్మణ్,పంచాయతీ కార్యదర్శి శివపార్వతి,ఆర్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కంభంపాడులో 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల రూరల్ పరిధి కంభంపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్రా'ను జడ్పిటిసి మల్లుస్వామి, ఎంపీపీ బూడిద మంగమ్మ తనయులు బూడిద శ్రీనివాసరావు ప్రారంభించారు.

క్రీడాకారులకు ఆట వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీరామచంద్ర ,మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సరోజినిదేవి,సర్పంచ్ యశోధమ్మ, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ అరికట్ల చంద్రశేఖర్ రెడ్డి ,గన్నవరం సర్పంచ్ పాపయ్య పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన

ప్రజాశక్తి-కారంపూడి

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించేందుకు మండలంలోని చిన్న కొదమగుండ్ల గ్రామంలోని గ్రామ సచివాలయంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం స్థానిక ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన సదస్సు కల్పించారు. కార్యక్రమంలో అజయ్ ప్రతాప్ సింగ్, గురుశాల డి సి డి ఓ గబ్రు నాయక్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఈ ఓ పి ఆర్ డి సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రొంపిచర్ల

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇవిఎం ద్వారా ఓటు వేసే విధానానం పై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ జి.అంకారావు మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు.

మోకాళ్లపై మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-తెనాలి

పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాం. కోవిడ్ వంటి భయంకరమైన పరిస్థితుల్లో అంతా ఇళ్ళకే పరిమితమైనా మేము మాత్రం ప్రాణాలను పణంగా పెట్టి పనిచేశాం. ఇంత కష్టపడి పనిచేస్తున్నా ప్రభుత్వానికి మాపై కనికరం లేదు. పలు దఫాలుగా సమస్యలు ప్రభుత్వానికి విన్నవించినా, చర్చలకే పరిమితమయ్యాయని గాని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి దయ కలగలేదు. విధిలేని పరిస్థితుల్లోనే సమ్మెకు దిగాం.. అంటూ కార్మికులు వాపోతున్నారు.

మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా అణచివేత దోరణి మానుకుని, సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం అంటే కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాలని, ఇఎస్ఐ డిస్పెన్సరి ఏర్పాటు చేయాలని, దీర్ఘకాలికంగా పనిచేస్తున్న కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, కార్మికుల చనిపోతే వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. సమ్మె తొలిరోజున భారీ ర్యాలీ నిర్వహించారు. రెండో రోజైన బుధవారం సమ్మె శిబిరాల్లో మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించేంతవరకూ సమ్మె విరమించేది లేదని స్పష్టం చేస్తున్నారు.

అన్నింటికీ మేమే...కాని మాకు ఉద్యోగ భద్రత ఏది

పందేటి జయలక్ష్మి, వర్కర్స్ కమిటీ సభ్యురాలు

చెత్త మేమే ఎత్తాలి. దొడ్లు మేమే కడగాలి. మురుగూ మేమే ఎత్తాలి. ఏ పని చేయాలన్నా పారిశుధ్య కార్మికులు కావాలి. కాని మాకు కనీస వేతనాలు చెల్లించటానికి గాని, ఉద్యోగ భద్రత కల్పించటానికి కాని ప్రభుత్వానికి మనసు రావటంలేదు.

సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె

షేక్ హుస్సేన్‌వలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు

గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను మాత్రమే నెరవేర్చాలని కోరుతున్నాం. క్లాప్ ఆటోల డ్రైవర్లకు రూ.18500 జీతంగా చెప్పారు. కాని చేతికి రూ.10 వేలు కూడా రావటం లేదు. అది కూడా నాలుగు నెలలకోసారి. అన్ని విభాగాల్లో కార్యికులకు కనీస వేతనం అమలు చేయాల్సిందే. డిమాండ్ల పరిష్కరించేంత వరకూ సమ్మె విరమించేది లేదు.

ప్రతిపక్షంలో ఓ మాట...అధికారంలో ఓ మాట

ఎం.వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరిస్తామన్నారు. వీలుకాని పక్షంలో సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని హామీనిచ్చారు. అధికారంలోకి వచ్చాక ఎన్నిసార్లు సమస్యలు విన్నవించినా పట్టించుకోలేదు. ప్రభుత్వం నుంచి వేతనం పొందు తున్నారనే కారణంగా సంక్షేమ పథకాలకు అనర్హులను చేస్తున్నారు. 62 ఏళ్లు నిండిన కార్మికులను రిటైర్మెంట్ అంటూ ఇంటికి పంపుతున్నారు. రిటైర్మెంట్‌కు ప్రభుత్వ ఉద్యోగుల నిబంధనలు వర్తిస్తాయా? రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి వాటికి అనర్హులా? ఇదెక్కడి న్యాయం.

ప్రజాశక్తి-తాడేపల్లి

మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు సమ్మె శిబిరంలో కార్మికులు మోకాళ్లపై నిరసన తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మద్దతుగా మాట్లాడారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి, నాయకులు పి.కృష్ణ, కె.కరుణాకరరావు, డివి భాస్కరరెడ్డి, కె.వెంకటయ్య, విజయబాబు, బాబూరావు, ఆర్.వేణు, కార్మికులు వెంగమ్మ, కామాక్షి, వి.సతీష్, లక్ష్మి, సిమోన్ పాల్గొన్నారు. జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు జగన్ ఆలపించిన గేయాలు కార్మికులను ఉత్సాహపరిచాయి.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

చిర్రావూరు మున్సిపల్ కార్మికులతో మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల తాడేపల్లి మండల గౌరవ అధ్యక్షులు డి.వెంకటరెడ్డి సమావేశమయ్యారు. కార్మికులు ఎం.మారయ్య, ఎం.మైకేల్, పి.శివ నాగేశ్వరమ్మ, ఎం.నరేష్, ఎల్.రాంబాబు, ప్రకాష్‌రావు, సామ్రాజ్యం, బి.చెంచయ్య, ఎం.అయ్యప్ప, వెంకటలక్ష్మి, శివాజీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పర్మినెంట్ చేయాలని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, ఎం.రవి మాట్లాడుతూ కార్పొరేషన్ విలీన గ్రామాల కార్మికులకు రూ.21 వేల వేతన ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వివి జవహర్లాల్, వై.కమలాకర్, ఎం.బాలాజీ, యూనియన్ నాయకులు పి.పూర్ణ, నాగేశ్వరావు, కె.నాగేశ్వరమ్మ, కె.ఏసు, మంగయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధాని గ్రామమైన ఎర్రబాలెంలో మోకాళ్లపై నిల్చొని కార్మికులు నిరసన తెలిపారు. రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం.రవి మాట్లాడారు. విలీన గ్రామాల మున్సిపల్ కార్మికులకు హెల్త్ ఆలవెన్స్ ఎందుకివ్వరని ప్రశ్నించారు. ఇఎస్ఐ సదుపాయమూ లేదన్నారు. ఎమ్‌టిఎంసిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు రెండు రకాల జీతాలెందుకన్నారు. జీవో ప్రకారం రూ.15 వేల జీతం, హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు కలిపి రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె ఇవ్వాలన్నారు. శ్రమ దోపిడీతోపాటు సూపర్‌వైజర్ల వేధింపులు ఆపాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి టి.బాబు, నాయకులు ఒ.రామారావు, టి.ఆదిలక్ష్మి, కె.కోటేశ్వరి, ఎన్.దివ్య, ఎం.పార్వతి పాల్గొన్నారు. మండలంలోని కాజా గ్రామంలో కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె శిబిరంలో కూర్చున్నారు. సిఐటియు నాయకులు బి.కోటేశ్వరి, మాధవరెడ్డి, సత్యమారెడ్డి, రామయ్య, డి..శ్రీనివాసరావు, నాగేంద్ర బాబు, బుజ్జీ, వెంకట్, క్రాంతి, రమణ, పార్వతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని ఎన్టీరంగా విగ్రహం వద్ద మున్సిపల్ కార్మికులు సమ్మె శిబిరం కొనసాగింది.

గ్రంథాలయాలకు పోటీ పరీక్షల పుస్తకాలు

పుస్తకాలు అందజేస్తున్న జేసీ రాజకుమారి

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న గ్రూప్ 1, 2 పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం రూ.3 లక్షలతో కొనుగోలు చేసిన పుస్తకాలను గుంటూరు జిల్లాలో వున్న 30 శాఖా గ్రంథాలయాలకు అందజేసినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్, గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జ్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం స్థానిక ఆరండల్ పేటలోని జిల్లా గ్రంతాలయ సంస్థలో పోటీ పరీక్షలకు గ్రంథాలయాలలో ఉపయోగపడే పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జేసీ రాజకుమారి పాల్గొన్నారు. జేసీ మాట్లాడుతూ విద్యార్థులు వారికి అవసరమైన పుస్తకాల వివరాలను తెలియజేసిన ఎడల దాతల సహకారంతో వాటిని సమకూర్చాలన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గ్రంథాలయ సంస్థలో జిల్లా కేంద్ర గ్రంథాలయం 97 శాఖ గ్రంథాలయాలు, 41 గ్రామీణ గ్రంథాలయాలు, 106 పుస్తక పంపిణీ కేంద్రాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో ఒక కేంద్ర గ్రంథాలయం, 36 శాఖ గ్రంథాలయాలు, పది గ్రామీణ గ్రంథాలయాలు, 26 పుస్తక పంపిణీ కేంద్రాలున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ఝాన్సీ, సీనియర్ అసిస్టెంట్ ఎం.సీతారామయ్య, శాఖా గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలోని శాఖా గ్రంథాలయంతో పాటు రూరల్ గ్రామాలపైన పెదరావూరు, సంగం జాగర్లమూడి శాఖా గ్రంథాలయాల్లో భారతదేశ చరిత్ర, జాగ్రఫీ, జనరల్ ఇంగ్లీష్, భారతదేశ సమాజం, సమస్యలు, సైన్స్ అండ్ టెక్నాలజి పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు ఆయా గ్రంథాలయాధికారులు కె.రమాదేవి, ఎ.రాఘవేంద్రరావు, జె.వెంకటేశ్వరరావు తెలిపారు.

ఎపిజిఇఎ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కేలండర్‌ను స్థానిక ట్రెజరీ కార్యాలయంలో ఎస్‌టిఒ షేక్ మస్తాన్ గుంషావలి బుధవారం ఆవిష్కరించారు. వీటిని తహశీల్దార్, ఎంపిడిఒ, పిహెచ్‌సి తదితర కార్యాలయాల్లో అందించారు. ఏపీజీఇఏ దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు ఎ.బాలచంద్రమౌళి, సహాధ్యక్షులు జి.పూర్ణప్రసాద్, సంయుక్త కార్యదర్శి బి.బుజ్జి, వి.సుబ్బారావు, ఎస్.రాము పాల్గొన్నారు.

నేటి నుండి ఎల్సిడిసి సర్వే

ప్రజాశక్తి-దుగ్గిరాల

జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమ (ఎల్సిడిసి) బుధవారం నుండి ప్రారంభమైనట్లు దుగ్గిరాల పిహెచ్‌సి వైద్యాధికారి షేక్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. 12వ తేదీ వరకూ సర్వే చేస్తామని, ఎఎన్ఎం, ఆశాలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని చెప్పారు. కరోనా కారణంగా రెండేళ్ల నుండి ఈ సర్వే జరగలేదన్నారు. దుగ్గిరాల పిహెచ్‌సి పరిధిలో 8 మంది, ఈమని పిహెచ్‌సి పరిధిలో పది మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని, బాధితులకు ప్రభుత్వమే మందులను ఉచితంగా ఇస్తుందని వివరించారు.

టిడిపి, జనసేన ఆధ్వర్యంలో తూముల ఏర్పాటు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

చిరావూరు ఎస్సీ కాలనీలో ఆరు నెలల క్రితం అధికారులు కట్టమీదకు వెళ్లేందుకు వీలు లేకుండా ఏడు రోడ్ల తూములు తొలగించారు. దీంతో రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు టిడిపి, జనసేన పార్టీ నాయకుల దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన టిడిపి, జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో ప్రజలు నడిచేందుకు బుధవారం తూములు వేయించారు. కార్యక్రమంలో చిర్రావూరు గ్రామ టిడిపి, అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, చిర్రావూరు గ్రామ జనసేన అధ్యక్షులు అంకం కాళీకృష్ణ, పోకల పాములు, మొక్కపాటి రవి, జనసేన తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి లాల్ చంద్, పోకల శివయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక గణపతి నగర్లోని ఇందిరా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను ఎమ్మెల్సీ ఎం.హనుమంతరావు, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి బుధవారం పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ రూపొందించిన ఆరోగ్యశ్రీ బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కింద వైద్య ఖర్చులకు రూ.ఐదు లక్షలున్న దాన్ని రూ.25 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. 3257 చికిత్సలను 2285 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలలో పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పి.అనూష, డాక్టర్ ప్రియాంక, వైసిపి పట్టణ అధ్యక్షులు ఎం.మల్లేశ్వరరావు, ఆరోగ్యశ్రీ నియోజకవర్గ టీం లీడర్ ఎస్.బాలస్వామి, సూపర్వైజర్ జయలక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గోపిరెడ్డికి వ్యతిరేకంగా ధర్నా

సిఎం క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన అసమ్మతి నేతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వ్యతిరేకంగా ఆ పార్టీకి చెందిన అసమ్మతి నాయకులు బుధవారం సాయంత్రం తాడేపల్లిలో సిఎం క్యాంపు ఆఫీసు ఎదుట ధర్నా చేశారు. వైసిపి నాయకుడు గజ్జెల బ్రహ్మారెడ్డి నాయకత్వంలో వందలాది మంది కార్యకర్తలు, స్థానిక నాయకులు పలువురు తాడేపల్లికి చేరుకున్నారు. శ్రీనివాసరెడ్డి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నారని గజ్జెల బ్రహ్మారెడ్డి ఆరోపించారు. శ్రీనివాస్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకూడదన్నారు. గతంలో శ్రీనివాసరెడ్డికి అనుకూలంగా ఉన్న రొంపిచర్ల జెడ్‌పిటిసి పిల్లి ఓబుల్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ హనీఫ్ తదితరులు కూడా బ్రహ్మారెడ్డితో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. శ్రీనివాసరెడ్డికి టిక్కెట్ ఇవ్వవద్దని పార్టీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డికి, సజ్జల రామకృష్ణారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కొంత కాలంగా శ్రీనివాసరెడ్డికి వ్యతిరేకంగా పావులు కదుపుతున్న బ్రహ్మారెడ్డి ఈసారి ఏకంగా సిఎం క్యాంపు కార్యాలయానికి వచ్చి నిరసన తెలిపారు. ఈ విషయంపై అధినాయకత్వం సీరియస్ అయినట్టు తెలిసింది.

వడ్డీ లేకుండా పన్ను చెల్లింపునకు 4 రోజులే గడువు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రస్తుత అర్ధ సంవత్సరానికి వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించే అవకాశం ఈనెలాఖరుతో ముగుస్తుందని కావున పన్ను చెల్లింపుదారులు సకాలంలో పన్నులు చెల్లించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంతోపాటు, భారత్‌పేట 140 సచివాలయం, వసంతరాయపురం 148 సచివాలయం, పెద్ద పలకలూరు రోడ్డులోని 106 సచివాలయంలోనూ పన్ను చెల్లించడానికి ప్రత్యేక క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. క్యాష్ కౌంటర్లు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పని చేస్తాయని పేర్కొన్నారు.

బకాయిలపై యుటిఎఫ్ పోరుబాట

ప్రజాశక్తి- గుంటూరు, పల్నాడు జిల్లాల విలేకర్లు

పిడుగురాళ్లలో వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు

ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై యూటిఎఫ్ పోరుబాటలో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో బుధవారం ఆందోళనలు చేపట్టారు. ఇందులో భాగంగా తెనాలిలోని సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సత్తెనపల్లి, చిలకలూరిపేట, పిడుగురాళ్ళ, పొన్నూరులో తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన చేశారు. కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలిచ్చారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి, ఇతర నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ర.వందల కోట్ల బకాయిలు ప్రభుత్వం చెల్లించలేదని, 1వ తేదీన రావాల్సిన జీతం 17వ తేదీ వరకు కూడా రావడంలేదని అన్నారు. ఇప్పటికైనా బకాయిలు చెల్లించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యలపై 9వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో నాయకులు గయానుద్దొలా, కె.సాంబశివరావు, ఎస్.బసవేశ్వరరావు, కె.కామాక్షి, ఏసుబాబు, అహ్మద్ హుస్సేన్, ఎంఎస్ చక్రవర్తి, కెఎస్ ప్రసాద్, డి.సౌజన్య, డి.ప్రదీప్‌చంద్, కె.కుసుమకుమారి, యు.రాజశేఖర్, టి.ఆంజనేయులు, ఎ.శ్రీనివాసరావు, సిహెచ్ సత్య, శివ నాగేశ్వరరావు, సుబ్బారావు, చిన్నం శ్రీనివాసరావు, ఠాగూర్, విష్ణుమూర్తి, వెంకట్రావు, కిషోర్, థామస్, రాజేష్, రాంప్రసాద్, భాస్కర్, శేషగిరి, శ్రీనివాసరావు, కె.తిరుపతి స్వామి, కె.శ్రీనివాసరెడ్డి, స్నేహలత, యాసీన్, చెన్నకేశవులు, సుధాకర్, హరిప్రసాద్, నాగమల్లేశ్వరరావు, పార్థసారధి, పాపయ్య, ఉమామహేశ్వరరావు, వెంకటస్వామి, కరీముల్లా, నాగేశ్వరావు, చంద్రశేఖర్, షేక్ జమాల్, కె.భావన్నారాయణ, ఏ.వి.శ్రీనివాసరావు, డి.సాయికృష్ణ, జితేంద్ర, ఎస్.శివప్రసాదరావు, జి.భాస్కరరావు, జి.యేసోబు, మౌలాలి, పూర్ణచంద్రరావు, హజారుద్దీన్, రాజుశేఖర్, సుధాకర్, కృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

నరసరావుపేట

తెనాలి

భూ హక్కు చట్టంపై జీవో 512ను రద్దు కోసం లాయర్ల దీక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, తెనాలి

ప్రజల ఆస్తులకు రక్షణలేని భూ హక్కు చట్టాన్ని, దానికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 512ను తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరససరావుపేటలోని స్టేషన్ రోడ్డులో, గుంటూరు జిల్లా తెనాలిలోని కోర్టు భవనాల ఎదుట రిలేదీక్షలు కొనసాగుతున్నాయి. నరసరావుపేట, తెనాలి బార్ అసోసియేషన్ల అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, ఎం.వేణుగోపాలరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న, సన్నకారు రైతులు, పట్టణ ప్రాంతాలలో స్థిరాస్తులు గలవారి హక్కులకు భంగం కలిగించేలా ఉన్న భూ హక్కు చట్టం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. భూ హక్కు చట్టాన్ని రద్దు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని, విధులు బహిష్కరణను కొనసాగిస్తామని హెచ్చరించారు. భూహక్కులు నిర్ధారణలో న్యాయ పరిజ్ఞానం లేని ప్రభుత్వాధికారులకు చట్టంలో ప్రాధాన్యతలు తెలియవని విమర్శించారు. దీక్షల్లో న్యాయవాదులు, టి.అమూల్య, చంద్ర రాజేశ్వరరావు, కె.కిరణ్ తేజ, షేక్ జిలాని, కె.భారతి, ఎం.భూదేవి, పి.కరీమ్‌ఖాన్, ఐ.రాణి, హెచ్.గౌరీశంకర్, జి.సురేష్, ఎ.పిన్నారావు, బి.ప్రభాకర్, జి.జయరామకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

గ్రూప్-2పై అవగాహన, మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల

యుటిఎఫ్, జనవిజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షకు అవగాహన సదస్సు స్థానిక బిఎస్ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిలిమినరీ, మెయిన్స్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ అనే మూడు దశల్లో పరీక్ష ఉంటుందని చెప్పారు. అకడమిక్, కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ తేడా, కట్ ఆఫ్ మార్క్స్, ప్రశ్నాపత్ర సరళి, పాతపేపర్లు, ప్రిలిమినరీ సిలబస్ తదితరాలను వివరించారు. ఒక్కొక్క సబ్జెక్టు సంబంధించి 30 మార్కులు చొప్పున 150 మార్కులు ఉంటాయని, పరీక్ష ఆఫ్‌లైన్‌లోనే ఉంటుందని తెలిపారు. 150 పేజీల గ్రూప్-1 పరీక్ష మెటీరియల్‌ను అభ్యర్థులకు అందించారు. పరీక్షలకు ఉపకరించే రూ.30 వేల తెలుగు అకాడమీ పుస్తకాలను మాచర్ల గ్రంథాలయానికి అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్, జెవివి నాయకులు కేశవరెడ్డి, కె.ఆదినారాయణ, జెవికెఎస్ ప్రసాద్, అయేషా సుల్తానా, నాసర్‌రెడ్డి, గాలిబ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

గుంటూరు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి, క్రమబద్ధీకరించాలని తదితర డిమాండ్లతో గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రాల్లో చేపట్టిన సమ్మె బుధవారమూ కొనసాగింది. గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, ఎస్.సతీష్‌కుమార్, నాయకులు సూరి పాల్గొని మద్దతు తెలిపారు. అలాగే రాష్ట్ర ఐటిఐ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు పవన్‌కుమార్, గుంటూరు ఎంఇఒలు జ్యోతి కిరణ్, వెంకటేశ్వరరావు, ఎపిజిఇఎ అధ్యక్షులు చాంద్‌బాషా పాల్గొని సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరికీ హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, అందరికీ మినియం ఆఫ్ టైం స్కేల్ , హెచ్ఆర్ఎ, డిఎ ఇవ్వాలని, వేతనాలు పెంచాలని నాయకులు కోరారు. సమగ్ర శిక్ష

నరసరావుపేట

ఉద్యోగులు ఎఎల్ఎస్ శ్రీనివాసరావు, ఎంఒ ప్రసాద్, యుటిఎఫ్ తుళ్లూరు నాయకులు ఎం.ఎ.ఖాసిం, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.శ్రీనివాసరావు, సమగ్ర శిక్షా జెఎసి జిల్లా నాయకులు ప్రకాష్, అబ్దుల్ రెహమాన్, గంగయ్య , కిరణ్‌కుమార్, శివపార్వతి, మాధురి, దుర్గా, జెఎసి జిల్లా చైర్మన్ బి.లక్ష్మణరావు పాల్గొన్నారు. నరసరావుపేటలో సమ్మె శిబిరాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, న్యాయవాదులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎం.సాంబశివరావు, జి.శ్రీనివాసరావు, పి.రామకృష్ణ, పి.సాంబశివరావు, వై.సుబ్బాయమ్మ, కె.శ్రీనివాసరావు, వి.పద్మావతి, డి.లక్ష్మి, బి.కోటేశ్వరరావునాయక్, సుభాని, జె.నాగలక్ష్మి పాల్గొన్నారు.

వేగం పుంజుకున్న ఎరువుల అమ్మకాలు

ప్రజాశక్తి-దుగ్గిరాల: రబీ ప్రారంభం నుండే రసాయనిక ఎరువుల అమ్మకాలు ఊపందుకున్నాయి. మొక్కజొన్న జొన్న మొలకెత్తినప్పటి నుండే రైతులు ఎరువుల వాడకం ప్రారంభించారు. స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులోని గుంటూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు బ్రాంచ్ ఇన్‌ఛార్జి సుబ్బారావు తెలిపారు. ఈ సంవత్సరం ధరలు ఏమీ పెరగలేదని డిఎపి రూ.1350, 20:20 రూ.1130, 10:26 రూ.1470, యూరియా రూ.266.50, పొటాష్ రూ.1700కు అమ్ముతున్నట్లు వివరించారు.

చలపతి ఫార్మసీలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎఎన్ఎస్ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది 136 యూనిట్ల రక్తం ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలియజేశారు. కార్యక్రమానికి గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని యువత రక్తదానం చేయటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం డాక్టర్ పి.అనసూయ మాట్లాడారు. అనంతరం చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు అతిథుల్ని సత్కరించారు.

యువసంఘం కార్యక్రమానికి చలపతి విద్యార్థి

ఢిల్లీ ఐఐటిలో జరిగిన యువసంగం కార్యక్రమంలో లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థి గుంటూరు అమర్నాథ్ పాల్గొన్నట్లు విద్యా సంస్థల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు.